ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 18.06.2026 సమయం:19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. సాంప్రదాయ పద్ధతులు విఫలమైన చోట ఆవిష్కరణలు పరిష్కారాలను అందించగలవని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పారిస్‌లో నిర్వహించిన VIVATECH సదస్సులో అన్నారు.
2. భారత్-ఫ్రాన్స్ దేశాల మధ్య ఆర్థిక, పారిశ్రామిక సహకారాన్ని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పారిస్‌లో ఫ్రెంచ్ వ్యాపారవేత్తలతో ఈరోజు ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించారు.
3. ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ రేపటి నుంచి మూడు రోజుల పాటు లద్దాక్‌లో పర్యటించనున్నారు.
4. దేశవ్యాప్తంగా మరో మూడు రోజుల్లో నీ ట్ పునః పరీక్ష జరగనున్న నేపథ్యంలో విద్యార్థులు ప్రశాంతంగా ఉండి పరీక్ష సన్నద్ధతపై దృష్టి పెట్టాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ సూచించింది.

**ప్రధానమంత్రి**

సాంప్రదాయ పద్ధతులు విఫలమైన చోట ఆవిష్కరణలు పరిష్కారాలను అందించగలవని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు అన్నారు. పారిస్‌లో జరిగిన వివాటెక్ 2026 సదస్సులో ప్రసంగిస్తూ.. , డిజిటల్ చెల్లింపులు , ఆర్థిక సమ్మిళితం , విద్య, ఆరోగ్య సంరక్షణ , వ్యవసాయం వంటి రంగాలలో భారతదేశం సాధిస్తున్న వేగవంతమైన సాంకేతిక పరివర్తనను ప్రధానమంత్రి ప్రముఖంగా ప్రస్తావించారు. అంతరిక్ష సాంకేతికత ,అణుశక్తి రంగాలలో సాధించిన విజయాల ద్వారా భారతదేశం మానవ సామర్థ్యపు పరిధులను విస్తరిస్తోందని మోదీ అన్నారు.

NSD

**PM PARIS VISIT**

పారిస్‌లో సెయింట్ గోబెన్ సంస్థ సీఈవో బెనాయిట్ బెజిన్‌తో సమావేశమయ్యారు. ఈసందర్భంగా వారు సుస్థిత్వంపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ..
వస్తువులు,నిర్మాణరంగంలో అవకాశాలపై చర్చించారు. భారత్‌లో సెయింట్ గోబెన్ భవిష్యత్ పెట్టుబడులు, విస్తరణపై బెజిన్ సమీక్షించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్యారిస్ పర్యటనలో భాగంగా కీలక ఫ్రెంచ్ పారిశ్రామికవేత్తలతో తయారీ రంగం, కృత్రిమమేధ, సుస్థిరత్వం, సముద్ర మౌలిక సదుపాయాలపై దృష్టి సారిస్తూ.. చర్చలు జరిపారు. ఈ సమావేశాల అనంతరం అగ్ర సంస్థల సీఈవోలు ఆకాశవాణితో మాట్లాడుతూ.. భారత్‌లో పెరుగుతున్న అవకాశాలు, భవిష్యత్

ప్రణాళికల గురించి వివరించారు. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో భారత్ ప్రధాన తయారీ రంగం ఎగుమతుల హబ్‌గా ఎదుగుతోందని టెజిన్ అన్నారు. అలాగే నరేంద్ర మోదీ లాజిస్టిక్ కంపెనీ సీఈవో, CMA CGM గ్రూప్ RODALFHE SAADE తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సముద్ర భద్రత, నౌకాయానం, లాజిస్టిక్స్ పటిష్టమైన సప్లై చైన్ నిర్మాణంలో సహకారాన్ని బలోపేతం చేసే అంశాలపై చర్చించారు. భారత్‌లో నైపుణ్యాభివృద్ధి, నౌకా నిర్మాణం, లాజిస్టిక్స్ విస్తరణ, సప్లై చైన్‌లో ఆవిష్కరణల వంటి మొదలైన రంగాల్లో పెట్టుబడులు పెట్టనున్నట్లు RODALFHE SAADE తెలిపారు.

NSD

**VP ladakh visit**

ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ రేపటి నుంచి మూడు రోజులపాటు ల థాక్‌లో పర్యటిస్తారు. ఈ సందర్భంగా లథాక్‌లోని లేహ్‌లో నిర్వహించి అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకల్లో పాల్గొంటారు. కాగా కేంద్ర పాలిత ప్రాంతం లథాక్‌లో ఉపరాష్ట్రపతి పర్యటించడం ఇదే తొలిసారి. ఈ పర్యటనలో ఉపరాష్ట్రపతి ఈనెల 20వ తేదీన లుకుమ్ గ్రామాన్ని సందర్శించి అక్కడ స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలతో ముచ్చటిస్తారు. వైబ్రేట్ విలేజెస్ కార్యక్రమంలో భాగంగా సరిహద్దు ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఉపరాష్ట్రపతి పరిశీలిస్తారు. జున్ 21వ

తేదీన లేహ్ లో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకల్లో ఉప రాష్ట్రపతి పాల్గొంటారు.

NSD

**VP drug free campus**

నషాముక్త్ పరిసర అభియాన్ లో భాగంగా ఢిల్లీ విశ్వవిద్యాలయం సాధించిన ఘననీయమైన పురోగతిని ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ ప్రశంసించారు. ఈ ఏడాది .. మాదక ద్రవ్య రహిత ప్రచార ప్రారంభోత్సవం, E-ప్రతిజ్ఞ వేదిక చొరవను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. యువత నషాముక్త్ భారత్ రాయబారులుగా మారి ... మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా గళం విప్పాలని ఉపరాష్ట్రపతి పిలుపునిచ్చారు. మాదక ద్రవ్య రహిత భారత దేశ కలసాకారంలో సమిష్టి కృషి , యువత భాగస్వామ్యం కీలకమని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు.

NSD

**Msme brics**

సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ .. తొలి బ్రిక్స్ MSME సదస్సు..మూడవ కార్యవర్గపు సమావేశాన్ని ..రేపు ఆగ్రాలో నిర్వహించనుంది. ప్రపంచ MSME పర్యావరణ వ్యవస్థ బలోపేతం ,సుస్థిర వృద్ధిని ప్రోత్సహించడం అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేసి అంశాల పై చర్చించేందుకు బ్రిక్స్ సభ్య

భాగస్వామ్య దేశాలు , పారిశ్రామిక నాయకులు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు విధాన రూపకర్తలు చర్చించేందుకు ఈ వేదిక దోహదపడుతుంది. ఈ సమావేశంలో బ్రెజిల్ చైనా ఈజిప్ట్ ,ఇథోపియా, ఇండోనేషియా, ఇరాన్, రష్యా ,సౌదీ అరేబియా ,సౌత్ ఆఫ్రికా తదితర దేశాలు పాల్గొంటాయి.

NSD

**Pm kisan wb visit**

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 23వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శనివారం రోజున పశ్చిమ బెంగాల్లోని హుగ్లీ జిల్లాలో విడుదల చేస్తారు. దేశ వ్యాప్తంగా 9.4 కోట్ల మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లో 18 వేల 880 కోట్ల రూపాయలను ప్రత్యక్షంగా బదిలీ చేయనున్నట్లు వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ విడతలో 2.18 కోట్లకు పైగా మహిళలు లబ్ది పొందుతారని తెలిపింది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పశ్చిమబెంగాల్లో అనేక కీలక వ్యవసాయ కార్యక్రమాలను కూడా ప్రారంభిస్తారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో సహజ వ్యవసాయంపై జాతీయ మిషన్ కూడా ప్రారంభిస్తారు. ఈ పథకం కింద 17 వేల 3 వందల హెక్టార్లలో 346 సహజ వ్యవసాయ క్లస్టర్లను ఏర్పాటు చేస్తారు . తద్వారా 43,000 మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుంది. అలాగే ప్రధానమంత్రి కిసాన్ ఉత్సవ దివస్‌లో భాగంగా దేశవ్యాప్తంగా అనేక ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు , దాదాపు కోటి

మంది రైతులు ఈ కార్యక్రమాలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొంటారని వ్యవసాయ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

NSD

**Shah- Sergio gor**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు న్యూఢిల్లీలో భారత్ లో అమెరికా రాయబారి Sergio gor తో సమావేశమయ్యారు. భద్రత ముఖ్యంగా ఉగ్రవాదం, మాదక ద్రవ్యాల నిరోధకత, చర్యలపై ఇరుదేశాల మధ్య సహకరా న్ని బలోపేతం చేసే అంశాలపై వారు సమగ్రంగా చర్చించినట్లు అమిత్ షా సోషల్ మీడియా వేదికగా తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ... భారత్ అమెరికా మధ్య సమగ్ర వ్యూహాత్మక ప్రపంచ భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు , ఈ ద్వైపాక్షిక సంబంధాలతో ఇరు దేశాల ప్రజలకు ప్రయోజనం చేకురిచేందుకు భారత్ కృత నిశ్చయంతో ఉందని అమిత్ షా చెప్పారు. కాగా ఉగ్రవాద వ్యతిరేకత , అక్రమ మాదకద్రవ్యాల రవాణా నుండి కాపడటం , సరిహద్దుల్లో భద్రతా వంటి అంశాలపై ఇరుదేశాల మధ్య సహకారం పై వారు చర్చించినట్లు gor తెలిపారు.

NSD

**Pm mandaviya**

గత 12 నెలలో భారత దేశ పరివర్తన కథనం , దేశ యువత కథనం అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడలు శాఖ

మంత్రి డాక్టర్  మనసుక్ మాండవియా రాసిన వ్యాసాన్ని సోషల్ మీడియాలో పంచుకుంటూ ప్రధానమంత్రి ఈ మేరకు పేర్కొన్నారు. నైపుణ్య అభివృద్ధి , ఆవిష్కరణ, ఔ త్సాహిక పరిశ్రామిక రంగాల్లో పెట్టుబడులతో .. నేటి యువతకు అపూర్వమైన అవకాశాలు అందిస్తూ తమ కలలను సహకరించే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందని మోదీ చెప్పారు.  2047 నాటి వికసిత్ భారత నిర్మాణంలో యువ భారత పాత్రను మాండవియా రాసిన వ్యాసం ప్రముఖంగా ప్రస్తావిస్తుందని మోదీ తెలిపారు.

NSD

Neet UG

దేశవ్యాప్తంగా మరో మూడు రోజుల్లో నీ  ట్ పునః పరీక్ష జరగనున్న నేపథ్యంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అభ్యర్థులకు వారి తల్లిదండ్రులకు కీలక సందేశాన్ని పంపింది. విద్యార్థులు ప్రశాంతంగా ఉండి పరీక్ష సన్నద్ధతపై దృష్టి పెట్టాలని సూచించింది. పరీక్షను పారదర్శకంగా , నిష్పక్షపాతంగా,నిర్వహించేందుకు విస్తృతమైన  భద్రత ఏర్పాట్లు చేసినట్లు  National  టెస్టింగ్ ఏజెన్సీ తెలిపింది. షెడ్యూల్ ప్రకారం ఈనెల  21వ తేదీన పరీక్ష ఉంటుందని , పరీక్ష వాయిదా పడుతుందన్న వదంతులను సోషల్ మీడియా వేదికగా  జరుగుతున్న ప్రచారాన్ని నమ్మవద్దని NTA  కోరింది . NTA నుంచి వచ్చే అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలని తెలిపింది. పరీక్ష సంబంధిత ఒత్తిడిని ఎదుర్కొంటున్న విద్యార్థులు

మానసిక ఆరోగ్య హెల్ప్ లైన్ నెంబర్ 14416 సంప్రదించవచ్చని NTA సూచించింది.మరోవైపు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్.. పరీక్ష నిర్వహణపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వాలు భద్రత సంస్థల సమన్వయంతో పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు చేసామని , పటిష్టమైన భద్రత చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలియజేశారు. పరీక్ష ప్రక్రియ నిర్వహణను సమర్థవంతంగా , పారదర్శకంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షను సజావుగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగాలు స్థానిక పోలీస్ విభాగాలు ఇంటెలిజెన్స్ సంస్థలతో చర్చిస్తున్నామని ఈ సమావేశంలో టెస్టింగ్ ఏజెన్సీ డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్ తెలిపారు.

NSD

**IMD weather**

రానున్న నాలుగైదు రోజుల్లో తెలంగాణ . ఒడిశా , ఝార్ఖండ్ , బీహార్ , ఛత్తీస్గఢ్ లో నైరుతి రుతుపవనాలు ప్రవేశించేందుకు అనుకూల వాతావరణ పరిస్థితులు ఉన్నాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. వచ్చే నాలుగు రోజుల్లో అస్సాం మేఘాలయ, పశ్చిమ బెంగాల్, ఉప హిమాలయ ప్రాంతాలు, సిక్కిం రాష్ట్రంలో భారీ నుండి అతి భారీ వర్షాలకుసే అవకాశం ఉందని IMD తెలిపింది. రానున్న రెండు రోజుల్లో అరుణాచల్ ప్రదేశ్ , బీహార్ , నాగాలాండ్ , మణిపూర్ , మిజోరం , త్రిపుర ,

ఒడిశా, తమిళనాడు , పుదుచ్చేరి , కరాయికల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

NSD

**Kiran Rijiju**

న్యూ ఢిల్లీలో ఈరోజు జరిగిన 2027 హజ్ యాత్ర సమీక్ష సమావేశానికి కేంద్రం మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అధ్యక్షత వహించారు ఈ సమీక్ష సమావేశా అనంతరం కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడుతూ.... భారతదేశ చరిత్రలోనే 2026 హజ్ యాత్ర విజయవంతమైన యాత్ర అని పేర్కొన్నారు. 2026 హజ్ యాత్రకు సంబంధించి సౌదీ అరేబియా హజ్ ఉమ్రా మంత్రిత్వ శాఖ నుండి భారత రెండు లబైతూమ్ అవార్డులను కూడా అందుతుందని తెలియజేశారు . 2027 హజ్ యాత్రకు సంబంధించి ప్రభుత్వం కొత్త హజ్ విధానాన్ని ప్రవేశపెట్టినుందని తెలిపారు.

NSD

**Joshi food**

ఆహార భద్రతకు కేవలం వ్యవసాయ ఉత్పత్తిని పెంచడం మాత్రమే కాకుండా , ఆహార ధాన్యాలను శాస్త్రీయంగా నిల్వ ఉంచడం, సమర్థవంతంగా పంపిణీ చేయడం కీలకమని వినియోగదారు వ్యవహారాలు , ఆహారం , ప్రజా పంపిణీ శాఖ మంత్రి

ప్రహ్లాద జోషి చెప్పారు. న్యూఢిల్లీ ఈరోజు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెందిన స్మార్ట్ వేర్ హౌసింగ్ సిస్టం ప్రారంభోత్సవంలో మంత్రి ప్రసంగించారు. అనంతరం అత్యుత్తమ పనితీరు కనబరిచిన వేర్ హౌస్లను మంత్రి అభినందించారు. సాంకేతికత, డిజిటలైజేషన్, ప్రజా పంపిణీ వ్యవస్థలో పరివర్తన తీసుకువచ్చిందని, ఆహార ధాన్యాల పంపిణీలో పారదర్శకత మెరుగుపడిందని మంత్రి పేర్కొన్నారు. డిజిటలైజేషన్ అనర్హులైన రేషన్ కార్డు ధారులను గుర్తించడంలో సహాయపడగా ... ఒకే దేశం ఒకే రేషన్ కార్డు చొరవ దేశవ్యాప్తంగా వలసదారులకు ఆహార భద్రత కల్పించేందుకు తోడ్పడిందని మంత్రి చెప్పారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో సాంకేతికతను సమర్ధవంతంగా అమలు చేయాలని ప్రహ్లాద్ జోషి అధికారులను ఆదేశించారు.

NSD

**SANJIO EP-I 18.06.2026**

**VP- LADAKH VISIT**

Vice-President C P Radhakrishnan will be on a three day visit to participate in International Day of Yoga celebrations at Leh in Ladakh, starting tomorrow. Mr Radhakrishnan will undertake his first official visit to the Union Territory till 21st of this month. During the visit, the Vice-President will travel to the Village of Lukung on 20th June, where he will interact with local Self Help Groups. He will also witness developmental initiatives being undertaken in the border region under the Vibrant Villages Programme. Later in the day, the Vice-President will pay his respects at the War Memorial.

On 21st June, Mr Radhakrishnan will participate in the International Day of Yoga celebrations at Leh. The event will witness the participation of youth, armed forces personnel, and members of various organisations in

promoting the message of holistic health and well-being through yoga.

**<><>ARZOO/SUPARNA/1624**

**SANJIO EP-I 18.06.2026**

**PM- KISAN WB VISIT**

Prime Minister Narendra Modi will release the 23rd instalment of the Pradhan Mantri Kisan Samman Nidhi (PM-KISAN) scheme from Tarakeswar in Hooghly district of West Bengal on Saturday. The Ministry of Agriculture and Farmers Welfare informed that more than 18 thousand 880 crore rupees will be transferred directly into the bank accounts of over 9.44 crore farmers across the country. It added that more than 2.18 crore women farmers will also benefit from the instalment. The Ministry said that with this release, the total disbursement under the PM-KISAN scheme since its launch in February 2019 will exceed 4.46 lakh crore rupees. In West Bengal alone, over 45.35 lakh farmers will receive more than 907 crore rupees under the latest instalment.

On the occasion, the Prime Minister will also launch several key agriculture initiatives in West Bengal. These include the Pradhan Mantri Fasal Bima Yojana and the Restructured Weather Based Crop Insurance Scheme, which aim to provide insurance coverage to over 1.10 crore farmers in the state during 2026-27. Mr Modi will also launch AgriStack under the Digital Agriculture Mission to provide farmers with easier access to services such as crop insurance, credit, fertiliser distribution and direct benefit transfers through a unified digital platform. The Prime Minister will further launch the National Mission on Natural Farming in the state. Under the mission, 346 natural farming clusters covering 17 thousand 300 hectares will be established, benefiting over 43 thousand farmers.

In addition, implementation of the Pradhan Mantri Dhan-Dhaanya Krishi Yojana will be initiated in Purulia, Darjeeling, Alipurduar and Jhargram districts to boost agricultural productivity, strengthen irrigation and post-harvest infrastructure, and improve farmers' access to institutional credit. The Agriculture Ministry said that special programmes will be organised across the country as PM-KISAN Utsav Diwas, with over one crore farmers expected to join the main event through video conferencing.

**<><> AKSHIT/ISHANI/1830**

**TAPAN EP-1 18.06.2026**

**PM-MANDAVIYA ARTICLE**

Prime Minister Narendra Modi today said that the story of India's transformation over the last 12 years is also the story of its youth. The Prime Minister said this while sharing an article by Union Minister for Youth Affairs and Sports Dr Mansukh Mandaviya in a social media post. Mr Modi said that guided by the Government’s vision, unprecedented investments in skilling, innovation and entrepreneurship, the country is creating opportunities for the Amrit Peedhi to realise their aspirations and contribute to nation-building. In the article, Mr Mandaviya highlighted the role of young India in building Viksit Bharat 2047.

**<><>SUPARNA/RISHU/1528 HRS**

**SANJIO EP-I**
**18.06.2026**

**PRADHAN- NEET REVIEW MEETING**

Union Education Minister Dharmendra Pradhan today chaired a high-level review meeting to assess preparations for the NEET-UG re-examination scheduled on Sunday. During the meeting, Minister stressed the need to maintain the highest standards of integrity, transparency and efficiency in the examination process. He directed all concerned authorities to remain vigilant and ensure all necessary arrangements for the free and

fair conduct of the re-examination. Mr Pradhan said officers designated by the Ministry will be deployed across states to coordinate examination-related activities and report to a central command centre headed by the Director General of the National Testing Agency.

Duirng the meeting, States and Union Territories were also asked to ensure that candidates are provided all necessary facilities, including proper seating arrangements and drinking water, to enable them to appear for the examination in a stress-free environment. Officials also reviewed security measures, logistical arrangements, grievance redressal mechanisms and coordination among stakeholders.

On the occasion, National Testing Agency Director General Abhishek Singh informed the meeting that the agency is working closely with district administrations, state police departments and intelligence agencies to ensure smooth conduct of the examination.

Senior officials from the Ministry of Education, State Governments, the National Testing Agency and higher educational institutions participated in the meeting. More than 220 participants attended the meeting in hybrid mode. Representatives from states and Union Territories, centrally funded institutions and higher education institutes assured full cooperation for the seamless and transparent conduct of the re-examination.

**<><>ROHAN/SUPARNA/1610**

**SANJIO : PAWAN** **EP-II**
**18.06.2026**

**PM - VIVA-TECH 2026 SUMMIT (Early)**

Prime Minister Narendra Modi today said that innovation can provide solutions where conventional approaches fall short. Addressing the VivaTech 2026 Summit in Paris, the Prime Minister highlighted India’s rapid technology-driven transformation in areas such as digital payments, financial inclusion, education, healthcare and agriculture. Mr Modi said India is expanding the frontiers of human capability through achievements in space technology and nuclear energy. Emphasising that technology must be accessible to everyone, he said India views Artificial Intelligence as “All Inclusive”. Referring to the recently concluded India-European Union Free Trade Agreement, Mr. Modi said it will boost trade, investment, technology exchange and tourism. He urged global innovators to work with India and

"deliver for all."

**<><><> MAHESH CHOPADE/PARIS, FRANCE/W'APP/1827**

**SANJIO : PAWAN EP-II**

**18.06.2026**

**PM - VIVA-TECH 2026 SUMMIT (Early)**

Prime Minister Narendra Modi today said that innovation can provide solutions where conventional approaches fall short. Addressing the VivaTech 2026 Summit in Paris, the Prime Minister highlighted India's rapid technology-driven transformation in areas such as digital payments, financial inclusion, education, healthcare and agriculture. Mr Modi said India is expanding the frontiers of human capability through achievements in space technology and nuclear energy. Emphasising that technology must be accessible to everyone, he said India views Artificial Intelligence as "All Inclusive". Referring to the recently concluded India-European Union Free Trade Agreement, Mr. Modi said it will boost trade, investment, technology exchange and tourism. He urged global innovators to work with India and "deliver for all."

**<><><> MAHESH CHOPADE/PARIS, FRANCE/W'APP/1827**

**SANJIO EP-1**
**18.06.2026**

**VP-DRUG FREE CAMPUS**

Vice President and Chancellor of the University of Delhi, C. P. Radhakrishnan has commended the significant progress made by the University of Delhi under the Nasha Mukt Parisar Abhiyaan. In a social media post, the Vice President recalled the launch of the Drug-Free Campus Campaign and the e-pledge platform at the University earlier this year, urging students to become ambassadors of a Nasha Mukt Bharat and take a stand against the menace of drug abuse. Mr Radhakrishnan lauded the University’s efforts to advance the objectives of the campaign and stated that more than 53 thousand students have taken the mandatory pledge through a collective effort. He said that such initiatives contribute significantly towards building a healthier, stronger and more prosperous nation. The Vice President called upon universities and educational institutions across the country to join this endeavour and encourage their students to actively participate in the campaign. He emphasized that collective action and sustained awareness among the youth are essential to realizing the vision of a Drug-Free India.

**<><>SUPARNA/RISHU/1636**

**SANJIO : PAWAN EP-II 18.06.2026**

**PM MEET - FRENCH INDUSTRY LEADERS (with V/c)**

Prime Minister Narendra Modi today met leading French industry leaders in Paris, with discussions focusing on manufacturing, artificial intelligence, sustainability and maritime infrastructure. Speaking to Akashvani after the meetings, top executives highlighted growing opportunities in India and announced plans for deeper engagement with the country. A report;

**(V/C-MAHESH CHOPADE IN GNR MAIL)**

***"Saint-Gobain Chairman and CEO Benoît Bazin said India is emerging as a major manufacturing and export hub for the Asia-Pacific region. He highlighted the company's investments in low-carbon technologies and energy-efficient building solutions to support India's net-zero goals. Mistral AI CEO Arthur Mensch said the company is keen to strengthen support for Indian languages, expand AI research partnerships and explore greater collaboration on sovereign AI. He also indicated plans to expand the company's presence in India. CMA CGM Chairman and CEO Rodolphe Saadé said India is rapidly developing as a hub for green shipbuilding. He welcomed the company's decision to build six LNG-powered vessels in partnership with Indian shipyards and***

***said discussions with the Prime Minister also covered logistics, ship recycling and deep-sea port development. The meetings underscored growing economic and technology cooperation between India and France. THIS IS MAHESH CHOPADE, AKAHSVANI NEWS PARIS FRANCE."***

**<><><> MAHESH CHOPADE/PARIS, FRANCE/MAIL/1711**

**SANJIO** **EP I**
**18.6.26**

**PM CMA CGM**

Prime Minister Narendra Modi today met Chairman and CEO of logistics company, CMA CGM Group, Rodolphe Saadé in Paris. The discussions focused on strengthening cooperation in maritime shipping, logistics and global supply chains. In a social media post, Mr Modi noted the Group’s strong and growing presence in India. Mr Saadé highlighted CMA CGM's plans for India, including ongoing investments, expansion plans and initiatives that are leading to skill development, shipbuilding, expansion in logistics and innovation in supply chain.

**<><>Suparna/1629**